



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 21 ఏప్రిల్ 2025 — పేజీలు : 04


# హృదయాన్ని మేధస్సును కదిలించేది శ్రమ కావ్యం

- ప్రముఖ సినీ గేయ రచయిత కవి సుద్దాల అశోక్ తేజ
- అశోక్ తేజ కవితా గానానికి మార్మోగిన విద్యార్థుల చప్పట్లు
- భారీగా తరలివచ్చిన సాహితీ ప్రియులు




మాట్లాడుతున్న సుద్దాల అశోక్ తేజ, హాజరైన సాహితీప్రియులు

**అనంతపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త బ్యూరో**

హృదయాన్ని,మేధస్సు ను కదిలించేది శ్రమ కావ్యం గానం అని ప్రముఖ సినీ గేయా రచయిత సుద్దాల అశోక్ తేజ పేర్కొన్నారు. శ్రమ ద్వారానే సామాజిక గమనం ఉంటుందని ఆయన కవిత గానం ద్వారా నొక్కి చెప్పారు. వినిపించారు. శ్రామికుల కృషిని అజరామం అను రీతిలో శ్రామికుల గురించి వివరిస్తూ సుద్దాల అశోక్ తేజ చేసిన కవిత గానం చప్పట్లతో మారుమూగింది. విద్యార్థినుల నుంచి అనువయ స్పందన లభించింది. సుద్దాల అశోక్ తేజ కవితా గానం వినేందుకు పెద్ద ఎత్తున సాహితీ ప్రియులు, టీచర్లు, విద్యార్థులు, ఉద్యోగులు ఇతర వర్గాలు తరలివచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో సిఐటియు,ఐద్వా, యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ, సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో సుద్దాల అశోక్ తేజ రచించిన శ్రమ కావ్యం గానం పుస్తక పరిచయ కార్యక్రమం జరిగింది. కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత ఆచార్య రాజపాలెం చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం సాయంత్రం ఈ కార్యక్రమం జరిగింది .ఈ సందర్భంగా సుద్దాల అశోక్ తేజ జీవితం గురించి సాహితీ స్రవంతి నాయకురాలు డాక్టర్ ప్రగతి తెలియజేశారు. అనంతరం శ్రమ కావ్యం ఉద్దేశించి ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు సుద్దాల అశోక్ తేజ సినీ రచయిత మాత్రమే కాదని పేర్కొన్నారు .ఆయన రచనలు శ్రమ శక్తిని చాటి చెప్పేవిగా ఉన్నాయని తెలిపారు. శ్రమ కావ్యమే కాకుండా నేను అడవి, శూద్రగంగా వంటి రచనలు గొప్పగా ఉన్నాయని కొనియాడారు .అనంతరం సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ శ్రమ కావ్యం గానం గురించి వివరించారు. ఇందులో శ్రమ యొక్క విలువ ఎంతో గొప్పగా తెలియజేశారు. శ్రమ అన్నది మేధో శ్రమ శారీరక శ్రమ రెండు రకాలుగా ఉంటుందని చెప్పారు ఈ రెండు కలగలిసి ప్రయాణం సాగిస్తుంటాయని వివరించారు దీన్ని శ్రమాయణం అని కూడా చెప్పవచ్చునన్నారు ..ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ప్రసూన, సిఐటియు నాయకులు ఆర్వి నాయుడు యుటిఎఫ్ జిల్లా నాయకులు లింగన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఒ.నల్లప్ప ,సిఐటియు రాష్ట్ర నాయకులు వి.రాంభూపాల్ ,మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం భాష, సామాజిక వేత్త బోస్ మానవతా రక్తదాతల తరిమెల అమర్నాథ్ రెడ్డి, కవి ఏలూరు వెంకన్న, అనంతపురం జిల్లా కోర్టు పబ్లిక్ ప్లీడరు రాచమల్లు హరినాథ్ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, సిఐటియు జిల్లా నాయకులు రామిరెడ్డి, సినీ రచయిత , కవి సుద్దాల అశోక్ తేజ్ సతీమణి నిర్మల కూడా ఈ కార్యక్రమానికి హాజరై అశోక్ తేజ కవిత గానాన్ని ఆలకించింది.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

- విడివిడిగా వేడుకలు నిర్వహించిన మంత్రి సవిత ఎంపీ పార్థసారథిలు



కేక్ కట్ చేస్తున్న మంత్రి సవిత



ఎంపీ పార్థసారథి కి కేక్ తినిపిస్తున్న తెలుగుదేశం నాయకుడు నరసింహులు

**పెనుకొండ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

పట్టణంలో ఆదివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో రాష్ట్ర మంత్రి సవిత హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి లు విడివిడిగా వేడుకలు నిర్వహించారు పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి ఎస్ సవిత పాల్గొనగా హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వేడుకలలో పాల్గొన్నారు. వేడుకలలో కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు పంచుకొని ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు వేడుకల లో పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తివేంద్ర సోమశేఖర్ శ్రీరామ్ యాదవ్ గోపాల్ చంద్రకాంతమ్మ పాల్గొన్నారు ఇదిలా ఉండగా వేడుకలలో హిందూపురం పార్లమెంటు సభ్యులు బికె పార్థసారథి పాల్గొని కేక్ కట్ చేసి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం వంటి పథకాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దే ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నరసింహులు జివిపి నాయుడు సుబ్బలక్ష్మిఅనిల్ శివ రవి పాల్గొన్నారు

# విజయాలకు పొంగిపోడు.. అపజయాలకు కుంగిపోడు

- చంద్రబాబు అంటేనే స్థిరత్వం, నిలకడ, ఉక్కు సంకల్పం - సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా చంద్రన్న జన్మదిన వేడుకలు



భారీ కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

విజయాలకు పొంగిపోకుండా.. అపజయాలకు కుంగిపోకుండా 47ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకల్ని రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆరు మండలాల్లో నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అన్ని చోట్లా ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామగిరి మండలం తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడే కార్యకర్తలు, నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆతర్వాత అనంతపురంలోని తన నివాసంలో తన మనవుడు జూనియర్ పరిటాల రవీంద్ర, మనుమరాలు పరిటాల అమైరా రవీంద్రతో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పరిటాల రవీంద్ర, అమైరా ఇద్దరూ కేక్ కట్ చేశారు. అనంతరం చంద్రబాబు చిత్రపటాన్ని ముద్దాడారు. ఇది చూసిన ఎమ్మెల్యే సునీత వారితో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు ఎన్టీఆర్ వలనే మేము రాజకీయాల్లోకి వచ్చామని.. పరిటాల రవి మరణం తర్వాత ఒక తండ్రిగా మమ్మల్ని వెన్నంటే ఉండి నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ఆయనలాంటి నాయకుడు.. దేశంలో మరెవరూ లేరన్నారు. క్రమశిక్షణ, అంకిత భావం, ముందు చూపు ఉన్న నాయకుడు చంద్రబాబు అని.. ఆయన జీవితంలో ఎన్నో సంక్షోభాలను చాలా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. గత 20ఏళ్లలో పార్టీ ఎదుర్కొన్న కష్టాలు చూసి అసలు టీడీపీ ఉంటుందా అని చాలా మంది సందేహపడ్డారని..కానీ ఆయన మళ్లీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి.. ఇదే టీడీపీ సత్తా అని నిరూపించారన్నారు. అలాంటి వ్యక్తి నాయకత్వంలో మేము నడుస్తున్నందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# నవ యువ రాజకీయ వైతాలికుడు

..49 సంవత్సరాల రాజకీయ ప్రస్తానంలో అలుపెరుగని యోధుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు
- జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే కందికుంట



చిన్నారులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడుగు బలహీన వర్గాల రాజకీయ జీవితానికి మార్గ దర్శకునిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. కదిరి రూరల్ మండలంలోని ఆర్డిటి వికలాంగుల పాఠశాలలో ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చిన్నారులు(అంధులు) మధ్య కేక్ కట్ చేసి ఎంతో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు దుస్తులతోపాటు లక్ష రూపాయల నగదు విరాళాన్ని ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చంద్రబాబు విశేష కృషి వల్ల నేడు హైదరాబాదులో హైటెక్ సిటీతోపాటు ఫైనాన్స్ సిటీలాంటి ఉజ్వల భవిష్యత్తును ఎంతో మంది నిరుద్యోగ యువతకు జీవనోపాధి, మార్గదర్శకాలుగా ఉన్న నగరాలుగా చిర స్థాయిగా నిలిచిపోయిన ఘనత ఆయనకే దక్కిందన ఆనరు. బాబు చేసిన విశేష కృషితో నేడు అమరావతి నగరం కూడా దేశ చరిత్రలోనే ఒక ఉన్నతమైన స్థానానికి చేరుకునేందుకు చంద్రబాబు శాయాశక్తుల కృషి చేస్తున్నారన్నారు. నేడు కెంపెగౌడ చేసిన సేవలకు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో ఆయన పేరును విగ్రహాన్ని అక్కడ ప్రజలు పెట్టుకుని గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. అలాగే చంద్రబాబు నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటుందని కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి డా.పాలవల పవన్‌కుమార్‌రెడ్డి, వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తి, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాజశేఖర్‌బాబు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మా దైవం చంద్రబాబు ఎప్పుడూ నవ యువకుడే : ఎమ్మెల్యే దగ్గుపాటి

- అనంతపురం నియోజకవర్గ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో చంద్రన్న జన్మదిన వేడుకలు..
- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్



75 అడుగుల కటౌట్‌కు పాలాబిషేకం చేస్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

అనంతపురం అర్బన్ నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎప్పుడూ లేని విధంగా, కనివిని ఎరుగని రీతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక పండుగ వాతావరణంలో ఈ వేడుకలు నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో వేడుకలను ప్రారంభించారు. అక్కడ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు భారీ బైక్ ర్యాలీ

మిగతా 4లో....

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



జన్మదిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

గుంతకల్లు,ఏప్రిల్ 20,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి 75 వ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా కార్యకర్తలు, నాయకులు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోయే నాయకుడు అన్నారు. నందమూరి తారక రామారావు తర్వాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తమైందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిలో పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల సేవా సేవా కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్,నాయకులు తలారి మస్తానప్ప, గుమ్మనూరు వెంకటేష్, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, గుజరి మహమ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ :** 9వ విడతలో మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు ల ను ఎమ్మెల్యే గుమ్మనూరు జ యరాం ఆదివారం లబ్ధిదా రుల కు పంపిణీ చేశారు. నియో జకవర్గ వ్యాప్తంగా 36 మందికి గాను రూ 29,12, 699 వేలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి నేత జఖీవుల్లా గుండెపోటుతో మృతి

- ఇద్దరు కొడుకులు కోల్పోయిన మాజీ ఎంపీ కె. ఎం. సైఫుల్ల - ఇంటికెళ్లి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి
- సంతాపం తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి, పలువురు టిడిపి నేతలు నేడు అనంతలో అంత్యక్రియలు




జఖీవులా ఫైల్ ఫోటో



**అనంతపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్త బ్యూరో**

మాజీ ఎంపీ కేఎం సైఫుల్లా తనయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే యం జకీఉల్లా (50) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందారు. ఈ సంఘటనతో కే యం సైఫుల్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. కేఎంజికి ఉల్లా గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. జికివుల్లా మృతితో అనంతపురం మాజీ రాజ్యసభ సభ్యుడు కేఎం సైఫుల్ల ఇద్దరి కొడుకులను కూల్పోయినట్లు అయింది. సైపుల్ల పెద్దకొడుకు కేఎం రహంతుల్లా గతంలో అనంతపురం అసెంబ్లీకి టిడిపి తరఫున పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోవడంతో ఓటమి భరించలేక ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. టిడిపిలో చురుకైన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న రహంతుల్లా అప్పట్లో ఆత్మహత్య చేసుకోవడం టిడిపి కార్యకర్తల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పుడు రహంతుల్లా సోదరుడు కేఎం జఖీవుల్లా టిడిపిలో ఉంటూ గత ఎన్నికల్లో అసెంబ్లీ టిక్కెట్లు ఆశించిన విషయం తెలిసిందే. అయినా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేసే నామినేటెడ్ పదవి వస్తుందని ఆశిస్తున్న నేపథ్యంలో ఆదివారం కే ఎం జఖీవుల్లా గుండెపోటుతో మృతి చెందారు. జఖీవుల్లా మృతదేహాన్ని ఆదివారం రాత్రి హైదరాబాదు నుంచి అనంతపురం కు సోమవారం అనంతపురంలో అంత్యక్రియలు జరుగుతాయి అని బంధువులు ఇదిలా ఉండగా టిడిపి నాయకుడు జగివుల్ల మృతి విషయం తెలుసుకున్న వైసిపి నేత,అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మాజీ రాజ్యసభ సభ్యుడు కేయం సైఫుల్ల నివాసానికి చేరుకుని తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. అనంత వెంకట్రామిరెడ్డి కుటుంబంతో వారికి చాలా సంవత్సరాలుగా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, రాష్ట్ర ముతవల్లీల అసోసియేషన్ అధ్యక్షులు కె.ఎం,షకీల్ షఫి కూడా ఒక ప్రకటనలో కేఎం జఖీవుల్లా మృతి పట్ల తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కోసం జఖీవుల్లా ఎంతో కృషి చేశారని వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఇదే సమయంలో జఖీ ఉల్లా మరణించాలనే విషయాన్ని తెలుసుకొని నగరంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు,టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఆలం నరస నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, సింగవరం రవీంద్రనాయుడు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు,రాయల్ మురళీమోహన్, జయరాం నాయుడు, సైఫుద్దీన్, ఫిరోజ్, కృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజా, తిమ్మారెడ్డి తదితరులు మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యుడు సైఫుల్ల ఇంటికి చేరుకొని జఖీ ఉల్లా కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనేక సంవత్సరాలుగా నగరంలో ఈ కుటుంబానికి సాధారణ పేద వర్గాలతో మంచి సంబంధాలు ఉండటం వల్ల మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి కన్నీరు మున్నీరుగా విలపించారు. తమ నాయకుడిని కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉండగా ఎన్నికలకు ముందు జఖీవుల్లా ప్రత్యేకంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు మద్దతుగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని మండువేసవిలో 75 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు. అనంతపురం నగరంలోని మాసుమాభి దర్గా నుంచి పెనుకొండ బాబయ్య స్వామి దర్గా వరకు పాదయాత్రతో వెళ్లి అక్కడ చాదర్ సమర్పించారు. అనంతరం ఎన్నికల తర్వాత పార్టీ అధికారంలోకి రావడంతో మరోసారి పెనుగొండకు వెళ్లి తన ముక్కు తీర్చుకున్నారు. సామాజిక కార్యక్రమాల్లో నిరంతరం పాలుపంచుకుంటూ వస్తున్నారు. పేదలకు చలికాలంలో రంగులు పంపిణీ చేయడం, రంజాన్ బక్రీద్ సందర్భంగా బట్టలు ఇతర రంజాన్ తోఫా అందించడం లాంటిది కొనసాగిస్తూ వచ్చారు.

# ప్రపంచం గర్వించదగిన నాయకుడు చంద్రబాబు నాయుడు

ఆయన సారథ్యంలో పనిచేయడం అదృష్టం - ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు
ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



చంద్రబాబు జన్మదిన కేక్ కట్ చేస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ప్రపంచం గర్వించదగిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడని, తన అపార అనుభవ ఆలోచనలతో, సంపద సృష్టించి అభివృద్ధికి బాటలు వేసే విజనరీ నాయకుడుగా రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలిస్తున్నారని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా స్థానిక ప్రజా వేదికలో 75 కిలోల భారీ జన్మదిన కేక్ కట్ చేసి కార్యకర్తల నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమర్థవైన చంద్రబాబు నాయుడునాయుడు నాయకత్వంలో పనిచేయడం అదృష్టమని తెలిపారు. ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఎదురవుతున్న ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. మన ప్రాంతానికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్‌ను తీసుకువచ్చి ఈ ప్రాంతంలో పంచాయతి రహదారులు నిర్మించుకుందామని తెలిపారు, టిడిపి సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు భీమా పథకం వర్తింప చేయాలంటే, ఎవ్వరు కూడా తాగి వాహనాలు నడపరాదనీ, లైసెన్సు ఉండాలని, ఎక్కడైనా ప్రమాదాలు జరిగిన వెంటనే పార్టీ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ యాప్‌కు యువకుడు బలి

- 6 లక్షలు అప్పు చేసి రైలు కింద పడి బలవన్మరణం



జయచంద్ర (ఫైల్ ఫోటో)




మృతుడి వద్ద లభించిన చీటీ

**హిందూపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

ఆన్లైన్ బెట్టింగ్ వలలో చిక్కి పరిగి మండలం పైడేటి గ్రామానికి చెందిన ఆదినారాయణప్ప కుమారుడు జయచంద్ర(23) అలియాస్ చిన్న అనే యువకుడు హిందూపురం పట్టణ సమీపంలో తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆన్లైన్ బెట్టింగ్ లో పూర్తిగా నష్టపోయినట్లు ఎవరు ఆన్లైన్ బెట్టింగ్ల జోలికి వెళ్లొద్దంటూ ప్రాధేయపడుతూ సెల్ఫీ వీడియోలో కోరినట్లు తెలిసింది. దీంతోపాటు ఇదే విషయాన్ని ఒక కాగితంలో రాసి తనలాగ ఎవరు బలి కావద్దంటూ విద్యార్థులకు చివరి సందేశం ఇచ్చాడు. డిగ్రీ వరకు చదువుకున్న ఆ యువకుడు ఇంటి వద్ద పాల వ్యాపారం చేసేవాడు. ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి చివరకు భారీగా అప్పులు చేసి నష్టపోయాడు. దాదాపు ఆరు లక్షల రూపాయల అప్పు మొత్తం చెల్లిస్తాము.. నువ్వేం భయపడొద్దు అని తల్లిదండ్రులు ధైర్యం చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చివరికి ఆత్మహత్య చేసుకుని తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చి వెళ్లిపోయాడు.

02ATP20_02ATP20.qxd 20-04-2025 PM 11:40 Page 1



## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



గురువులతో అలనాటి విద్యార్థులు

**హిందూపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

హిందూపురం మండల పరిధిలోని సంతేబిందునూర్ గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2009-2010లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హెచ్‌ఎం, గురు రాజురావ్, చిదంబరెడ్డి, శ్రీరామదాసు, సోమశేఖర్ రెడ్డి, తహేర్ బేగం, నాగరాజు, నరసింహమూర్తి, హనుమంతరాయప్ప, అశ్వత్తప్ప, లక్ష్మీ నరసప్ప, ప్రభంజనం రంగనాథ్, శివయ్య,గౌరమ్మ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 15 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకుని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు తమ గురువులకు పూలమాలలు వేసి శాలువా కప్పి పాదాలకు నమస్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేష్, మధు, గంగ, రాజేష్, శ్రీకాంత్, మూర్తి, శివ, వెంకటేష్, గోపాల్, శివ, లక్ష్మి, వెంకటేష్, రాజు, నాగరాజు, నూర్, శీన, నవీన్‌ఖి రమ్య, ఉష, కవిత, ఉమా, రోజా, జయమ్మ, దీప, గాయత్రి, సరిత రెడ్డి, లలిత, తేజ, ఆశ, సునందమ్మ, విజయలక్ష్మి, మంజుల, కదిరమ్మ, సరస్వతి, అశ్విని, శ్యామల పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**హిందూపురం ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదినం సందర్భంగా హిందూపురంలో పార్టీ శ్రేణులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రమేష్, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే మేరునగ ధీరుడు చంద్రబాబు అని కొనియాడారు. ఏపీ ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.

## సువర్ణభారతిలో విజయోత్సవ వేడుక



వేడుకల్లో పాల్గొన్న సంస్థ నిర్వాహకులు, విద్యార్థులు

**హిందూపురం టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

2025 సంవత్సరంలో విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో సంచలన విజయాలు నమోదు చేసిన సువర్ణ భారతి కళాశాల హిందూపురం మరియు పూలకుంట విద్యార్థులను వారి తల్లిదండ్రులను వాసవి దర్మశాలలో సన్మానం చేయడం జరిగింది. ఇందులో ముఖ్య అతిధిలుగా కేశవ మూర్తి, ప్రధానోపాధ్యాయులు పూలకుంట, డాక్టర్ గోపాలరెడ్డి పుట్టపర్తి, ప్రొఫెసర్ రాజశేఖరరెడ్డి పాల్గొని విద్యార్థులకు చైతన్య స్ఫూర్తి నింపినారు. తరువాత అతిధిలను, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను బి నీలకంఠ రెడ్డి చైర్మన్, టి.అనిల్ కుమార్ సెక్రటరీ, రవీంద్రారెడ్డి, ప్రజీతరెడ్డి, అధ్యాపకులు తదితరులు సన్మానించారు.

## నీళ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్

**గోరంట్ల ఏప్రిల్ 20 ప్రభాతవార్త**



శుభ్రం చేస్తున్న దృశ్యం

పాలసముద్రం క్రాస్ నందు పేదలు నివాసం ఉన్న సిపిఎం కాలనీ నందు ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ సభ్యులు కామ్రేడ్ ఆంజనేయులు అధ్యక్షతన విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పేదలు సొంత ఇంటి స్థలాల హక్కుల కోసం వ్యక్తిగత అర్జీలు, నిరసన, పోరాటాలు ద్వారా కోరుతున్నారు. చివరికి గత్యంతరం లేక గౌరవ హైకోర్టును కూడా ఆశ్రయించగా హైకోర్టు పేదలకు మద్దతుగా నిలిచి పేదల నివాస స్థలాలకు హక్కులు 3 నెలలలో కల్పించాలని అధికారులకు ఆదేశించింది. సంవత్సరం పూర్తవుతున్న అధికారులు పట్టాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు. పేదలు అప్పులు చేసి వేల రూపాయలు వెచ్చించి సొంతంగా ఇల్లు నిర్మించుకొని కరెంటు, నీళ్ల సౌకర్యం లేకపోయినా అనేక ఇబ్బందుల మధ్య జీవిస్తున్నారు. నీళ్లు ఇచ్చి దప్పిక తీర్చాలని అధికారులను కోరారు. అధికారులు ప్రస్తుతం నిరూపయోగంగా ఉన్న నీళ్ల ట్యాంకర్ ను శుభ్రం చేస్తే నీళ్లు ఇస్తామని హామీ ఇవ్వగా అందుకు అనుగుణంగా నేడు పేదలందరూ కలిసి ట్యాంకర్ శుభ్రం చేయడం జరిగింది. అధికారులు చెప్పిన దాని ప్రకారం తక్షణం నీళ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు వెంకటలక్ష్మమ్మ, లక్ష్మీ దేవి, అస్వర్తమ్మ, ఫక్రుద్దీన్, షామీర్, రవీంద్ర, రామాంజనేయులు, రత్నమ్మ, షాతాజ్, సుకన్య, రజిని, శ్రీరాములు, శోభ, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో జానపద నృత్య ప్రదర్శనలు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

అనంత రూరల్ రాజీవ్ కాలి పంచాయతీలో గల శిల్పారామంలో సంస్కృతీ సంప్రదాయాల సమాహారంలో భాగంగా ఆదివారం వారంతపు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించి జై డాన్స్ అకాడెమీ, డాన్స్ మాస్టర్ కార్తీక్ బృందంచే సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల జానపద మరియు సినీ గీతాలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించడం జరిగాయని శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు.




## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు




కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, కార్యకర్తలు

**మడకశిర టౌన్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షుడు,ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, బ్రెడ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కౌన్సిలర్లు నరసింహారాజు, వైస్ చైర్మన్ వెంకట లక్ష్మమ్మ.ఉమాశంకర్, సుభద్ర నాగేంద్ర,శ్రీనివాసులు, హనుమంతు, బలరాం, పార్వతమ్మ, మేఘన రమేష్ , సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు,ఐదు మండలాల కన్వీనర్లు, మాజీ కౌన్సిలర్లు,సర్పంచ్ లు నాగరాజు, రామాంజనేయులు, నాయకులు,కార్యకర్తలు,డాక్టర్ అనిల్ పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**లేపాక్షి ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన లేపాక్షి తో పాటు అన్ని పంచాయతీ కేంద్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన లేపాక్షిలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబుతోనే ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా సిరివరం గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ క్రిష్టప్ప ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పులమతి గ్రామంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మారుతీ ప్రసాద్ అధ్యక్షతన చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా కోడి పల్లి గ్రామంలో ఎంపీటీసీ గంగాధర్ అధ్యక్షతన జరిగిన ముఖ్యమంత్రి జన్మదిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్ కుమార్, సూర్య ప్రకాష్, చంద్రశేఖర్ గౌడ్, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి, నరసింహప్ప, కదిరప్ప,రామాంజనమ్మ, లక్ష్మీనారాయణ రెడ్డి, సిద్ధార్థ, రామచంద్రారెడ్డి లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



అమ్మవారి ఉత్సవ విగ్రహ ఊరేగింపులో గట్టు మహేంద్ర, తదితరులు

**సోమందేపల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

సోమందేపల్లి మండల కేంద్రంలో వెలసిన పురాతన దేవాలయం భక్తుల కొంగుబంగారమై విరాజిల్లు శ్రీ చౌడేశ్వరి మాత ఉత్సవ విగ్రహన్ని మండల కేంద్రంలో ఊరేగించారు.ఉగాది పండుగ ముగిసి నెల ఐన సందర్భంగా ఆదివారం నెల బాణం నిర్వహించారు.ఇందులో భాగంగా చౌడేశ్వరి అమ్మవారి గుడి ఆలయ కమిటి అధ్యక్షులు,మాస్టర్ వీవర్ డిసి ఈశ్వరయ్య సమక్షంలో అమ్మవారి ఉత్సవ విగ్రహన్ని సోమందేపల్లి పుర వీధుల్లో ఊరేగించారు.ఇందిరానగర్ లో అమ్మవారి విగ్రహన్ని యువత, ముఖ్యంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక ప్రజలు నిర్వహించి స్వాగతించారు.తేదేపా యువ నాయకుడు గట్టు మహేంద్రఅమ్మవారి ఉత్సవ విగ్రహనికి పూజలు చేసిఅమ్మవారి తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు. కార్యక్రమంలో బీరే కేశవ, బీరే మారుతి, గట్టా మహేంద్ర, నరసింహులు, శివకుమార్,మూర్తి, అమర్నాథ్, శ్రీనాథ్, ఈశ్వర్, కొప్పుల సురేష్,వెంకటేష్, దామోదర్, చిన్న ,శేషు, జయరాములు, మంజునాథ్,గిరి,చిన్న,జగదీష్ పాల్గొన్నారు...

## క్రికెట్ టోర్నీ విజేత అగళి




మెమెంటోను విజేతలకు అందజేస్తున్న దృశ్యం

**అగళి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బొమ్మాసనపల్లి గేట్‌లో జరిగిన బొమ్మాసనపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలో అగళి జట్టు విజేతగా నిలిచింది. తుది పోరులో అగళి, ఉల్లికెర జట్లు పోటీ పడగా అగళి జట్టు రెండు పరుగుల తేడాతో విజయం సాధించింది. విజయం సాధించిన జట్టుకు ఎస్‌బిఐ మంజు రూ.50వేలు నగదు బహుమతిగా విజేత జట్టుకు అందజేయగా, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 30వేలు కాంట్రాక్టర్ హరి అందజేశారు. అదే విధంగా షామియానా, భోజన ఏర్పాట్లు చేసిన రఘులు కూడా ఉన్నారు. విజేత జట్టుకు, రన్నర్ జట్టుకు ఎస్‌బిఐ మంజు, హరీష్, రఘు, తదితరులు బహుమతులను ప్రధానం చేశారు. నగదును జట్టు కెప్టెన్లకు అందజేశారు. విజేత జట్ల సభ్యులకు శాలువాతో సన్మానించారు. ప్రతి ఒక్క జట్టు సభ్యునికి మెడల్‌ను కూడా అందిం చారు. అగళి మండలం లో ఇంత వరకు జరిగిన క్రికెట్ లీగ్ పోటీల్లో నగదు బహు మానాన్ని ఇవ్వడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకా కామరాజు, సర్పంచు రంగయ్య, ఎంపిటిసి చంద్రప్ప పాల్గొన్నారు.



నగదు బహుమతులు ప్రధానం చేస్తున్న ఎస్‌బిఐ మంజు

## వక్ఫ్ బోర్డ్ ఆస్తులను పరిరక్షిస్తాం

- కొత్తచెరువు నడి ఒడ్డున ఉన్న వక్ఫ్ భూములు పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పల్లె, టిడిపి నాయకులు

**కొత్తచెరువు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

ముస్లిం మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పరిరక్షిస్తామని మాజీ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ముస్లింల షాది ఖానా ,వక్ఫ్ భూములను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు,ముస్లిం మత పెద్దలతో కలసి పరిశీలించారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను స్వాధీనం చేసుకొని వాటికి రక్షణ కల్పిస్తామని చెప్పారు. భవిష్యత్తులో ముస్లిం సోదరులు వివాహ వివాహ వేడుకలు జరుపుకునేందుకు సాదీఖానా తో పాటు అక్కడ నిరుపయోగంగా ఉన్న భవనాలను ఉపయోగంలోకి తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వక్ఫ్ ఆస్తులను ఎవరు ఆక్రమిచ్చుకున్నా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెంట కొత్తచెరువు మండల కన్వీనర్లు శ్రీనివాసులు రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు స లెక్కగారి శ్రీనివాసులు, సూర్య ప్రకాష్, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, కేశాపురం లక్ష్మీనారాయణ రెడ్డి, వెంకటేష్ , మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, సురేష్, కిష్టప్ప,సుధాకర్ ,మహిళా నాయకురాలు భాగ్య , హాస్టల్ వార్డెన్ సులోచన కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి మార్గదర్శకుడు సీఎం చంద్రబాబు నాయుడు

- మాజీ మంత్రి పల్లె



కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి టౌన్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**

ప్రజల ఆశాజ్యోతి అభివృద్ధికి మార్గ దర్శకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో స్థానిక టిడిపి నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని ఎనుములపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,వృద్ధాశ్రమంలో బ్రెడ్లు పంపిణీ చేశారు. అక్కడి నుండి పుట్టపర్తి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా టిడిపి యువ నాయకులు సురేష్ చౌదరి ,కృష్ణ ప్రసాద్ , కోనంకి గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టిన తెలుగు తమ్ముళ్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ జన్మ దిన వేడుకల్లో పుట్టపర్తి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న రామారావు, లక్ష్మీపతి , గంగాధర్ నాయుడు, సామకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, నాగరాజు, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న తాడిమర్రి టీడీపీ నాయకులు

**తాడిమర్రి ఏప్రిల్ 20 (ప్రభాతవార్త)**

మండల వ్యాప్తంగా ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కూచి రామ్మోహన్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలుపెరుగని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కోడిదల రాజశేఖర్, పిన్నదరి మాజీ సర్పంచ్ విశ్వనాథ్,ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిది పక్కిరిగాళ్ల గణేష్, మాజీ ఎంపీటీసీ ఆకులేటి అశ్వర్థ నారాయణ, గంగిరెడ్డి గారి కుల్లాయి రెడ్డి, పక్కిరారెడ్డి, ఆకులేటి లక్ష్మీనారాయణ, కునుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, మోదుగులకుంట సుధాకర్ నాయుడు, ఆలం సూరి, మేడిమేకలపల్లి బాబు. మల్లప్ప గారి రామ్మోహన్ రెడ్డి ముసుగు విశ్వనాథ్, ముసుగు గోపాల్, కొంక సాంబ, కొంకా కృష్ణయ్య, కాకర్ల చంద్రశేఖర్ తోపాటు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి జిల్లా పోలీసుల మానవతా దృక్పథం

- గరిమెకల పల్లిలో అగ్ని ప్రమాద బాధితుడైన రైతుకు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా చేయూత



రైతులకు గొర్రెలను అందజేస్తున్న పోలీసులు, తోటి రైతులు

**రామగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గరిమెకల పల్లి గ్రామానికి చెందిన కురుబ జనార్దన్ సన్/ఆఫ్ లింగప్ప అనే రైతు ఇటీవల దురదృష్టకర సంఘటనను ఎదుర్కొన్నారు. ప్రమాదవశాత్తూ జరిగిన అగ్ని ప్రమాదంలో ఆయనకు చెందిన 11 గొర్రెపిల్లలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న రామగిరి పోలీసులు మానవతా దృక్పథంతో స్పందించారు. రామగిరి పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.సుధాకర్ యాదవ్ చొరవ తీసుకుని కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా గరిమెకల పల్లి, దుబ్బర్లపల్లి గ్రామాలలోని తోటి రైతులతో ఈ విషయం గురించి చర్చించారు. బాధిత రైతుకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తికి స్పందించిన దాతృత్వం కలిగిన రైతులు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా 10 గొర్రెపిల్లలను అందించారు. ఈ సందర్భంగా సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, “కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడం మనందరి బాధ్యత, కమ్యూనిటీ పోలీసింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం కూడా ఇదే. దాతలైన నల్లప్ప, దేవరాజు, రమేష్, ఆంజనేయులు గారు, జి.నాగభూషణ, వడ్డీ రామంజి, గంగాధర, దైవాధీనం, అశ్వర్థ, మురళి చూపించిన దాతృత్వం ఎంతో గొప్పదన్నారు. ఈ సహాయం ద్వారా కురుబ జనార్దన్ కొంతైనా ఊరట చెందుతారని ఆశిస్తున్నామన్నారు. గొర్రెపిల్లలను కోల్పోయిన రైతు కురుబ జనార్దన్, ఆయన కుటుంబ సభ్యులు పోలీసుల, తోటి రైతుల సహాయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటన సమాజంలో మానవత్వం ఇంకా నిలిచి ఉందని చాటి చెప్పింది.

## ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



అవగాహన కలిగిస్తున్న అగ్నిమాపక అధికారులు

**పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో గత వారం రోజులు నుండి నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాలు నేటితో ముగిసినట్లు అగ్ని మాపక కేంద్ర సహాయ జిల్లా అధికారి నాగరాజు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ముగింపు సమావేశాన్ని పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుంచి 20 తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలను విస్తృతంగా నిర్వహించామని, వివిధ ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు, ప్రదర్శనలు, అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల చివరి రోజైనా ఆదివారం పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రంలో, ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీ టి. హేమంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ, జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన చర్యలపై విలువైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మధ్య ఫైర్ సిబ్బంది నిర్వహించిన అగ్ని నివారణ ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్లు ప్రజల్లో భద్రతపై అవగాహన కలిగించాయి. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు నాయక్ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిడిపి నేతలు

**బత్తలపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బత్తలపల్లిలోని టిడిపి కార్యాల యంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో చంద్ర బాబు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం నాయకులు, అనుబంధ సంస్థ నాయకులు,పరిటాల అభిమానులుతో పాటు టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, కాకర్ల సురేంద్రనాయుడు,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముళ్ళ గూరు అయ్యప్ప,నెట్టెం రమణ,తరిగోపుల చౌదరి, ఉమ్మాల చంద్రశేఖర్, వరి మడుగు కృష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు పురుషోత్తమనాయుడు, రవి, చిదంబరెడ్డి,వడ్డే బొజ్జప్ప,ఉమాపతినాయుడు,సుబ్బరాయుడు,దేరంగుల ప్రతాప్, శ్రీరాములు,గురుప్రసాద్, కప్పల అక్కులప్ప, కమతం మోహన్,సాకే వీర,కొండేటి సోమశేఖర్ నాయుడు, ఆంజనేయులు,శ్రీరాములు, గడిపూటీ బాబు,రామకృష్ణ, రామాంజనేయులు,కమతం శివయ్య, ఐచర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



చంద్రబాబు జన్మదిన వేడుకలు దృశ్యం

**గుమ్మఘట్ట ఏప్రిల్20 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తాళ్ళకెర బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదివారం ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలు వేసి అనంతరం భారీ కేక్ కట్ చేసి చంద్రబాబు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గిరి మల్లప్ప క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న రామకృష్ణ వీరభద్ర బాలకృష్ణ తదితరులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదినం సందర్భంగా చలివేంద్రం

**గుమ్మఘట్ట ఏప్రిల్ 20 ప్రభాతవార్త**




చలివేంద్రాన్ని ప్రారంబిస్తున్న కాలవ భరత్

మండల పరిధి లోని బేలోడు గ్రామంలో మాజీ సర్పంచ్ కుమారుడు యువ నాయకులు బెలోడు సంజీవ బేలోడు గ్రామంలో చలివేంద్రాన్ని రాయదుర్గం నియోజక వర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కుమారుడు కాలవ భరత్ ప్రారంబించారు. తదనంతరం చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న, గారు రాయదుర్గం మండల కన్వీనర్ కురుబ హనుమంతు వీరాపురం సర్పంచ్ నాగరాజు, పై దొడ్డి రాజు,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగుతుందని రాచానపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మంజునాథ్, బిల్లా నాగరాజు, బుల్లెట్ రఫీ, పూత్త ఏర్రి స్వామి, పూత్త రాజా, వీరేష్, వెంకటరాముడు, ఓబులేసు, మెటికల రామకృష్ణ, రమేష్, మంజు తెలిపారు. ఆదివారం అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లో సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసీఎం నారా చంద్రబాబు నాయుడు మరో పాతికేళ్లు రాష్ట్రానికి సేవలుఅందించాలన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. టిడిపి నాయకులకు కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.



సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు.

# రాష్ట్రానికి మార్గదర్శకులు చంద్రబాబునాయుడు
## - ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ వేడుకలు

పామిడి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనందించే క్రమంలో పథకాలను ప్రవేశపెడుతూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని టిడిపి రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ రమేష్‌నాయక్, మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, పట్టణ కన్వీనర్ కొట్టం మాలిక్, నగరపంచాయతీ మాజీ ఛైర్మెన్ గౌస్‌ఫీర, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవ పేర్కొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం ఆపార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల లతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లో అపార అనుభవం గడిం చిన చంద్రబాబు నాయుడు మంచి పరిపాలనాదృక్షుడు, రాజకీయ ఉద్దండు డుగా ప్రఖ్యాతి గాంచారని తెలిపారు. టిడిపిని దేశ్యవ్యాప్తింగా విస్తరింపజేసి ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షి స్తూ ఆయనకు దేవుడు ఆయురా రోగ్యా లను ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ఆపార్టీ శ్రేణులు చంద్రబాబు నాయుడు జన్మది నోత్సవ కేక్‌ను కట్ చేసి పలువురికి పంచిపెడుతూ సంబరాలను చేసుకు న్నారు. ఈకార్యక్రమంలో ఉత్తర కాలువ సాగునీటి సంఘం ఛైర్మెన్ వెంకటేష్, వైస్‌ఛైర్మెన్ మారుతీప్ర సాద్, గుత్తి ఆత్మా కమిటీ మాజీ ఛైర్మెన్ ఆనంద్, టిడిపి నాయకులు పెరమసాని రామాం జనేయులు, రాజేష్ నాయక్, కరూ రు శివశంకర్, నల్లబోతుల శ్రీనివాసులు, చెన్నవరం మహబూ బ్‌బాషా, టి.టి.రమణ్, బొమ్మా మోహన్, పత్రా శ్రీనివా సులు, హమాలీ గోపాల్, వడ్డే సుదర్శన్, శ్రీరాములు, కుమార్, రాజు, రంగస్వామి, తిమ్మ ప్ప, బాలరాజు, బాబా ఫకృద్దీన్, బిజేపి అధ్యక్షులు అంజి నాయక్, నాయ కులు కుమారస్వామి, పూజారి లక్ష్మీదేవి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కుమ్మరి లాలెప్ప తదితరులు పాల్గొన్నారు.


.చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న టిడిపి నాయకులు.


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టిడిపి నాయకులు.

# మైనార్టీల మార్గదర్శి జస్టిస్ సచార్ - ఘనంగా 7వ వర్ధంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ముస్లిం మైనార్టీలకు మార్గదర్శిగా కీ.శే.జస్టిస్ సచార్ సేవలు చిరస్మరణీయమని ముస్లిం మైనార్టీ సమాజానికి ఎనలేని సేవలందించారని రాష్ట్ర మానవ హక్కుల వేదిక ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఎస్.అబ్దుల్ రసూల్ తెలిపారు. ఆదివారం ఉదయం ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆల్ మేవా ఆధ్వర్యంలో అనంతపురం ఏ.పి. ఎన్జీ హోమ్‌లోని సమావేశ మందిరంలో జస్టిస్ రాజేందర్ సచార్ 7వ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ మేవా జిల్లా అధ్యక్షుడు షేక్షావలి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా న్యాయవాది అబ్దుల్ రసూల్, ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఆల్ మేవా సహా అధ్యక్షులు వై.ఫక్రుద్దీన్ ఇన్సాఫ్ నాయకులు అల్లీంరా, ఆవాజ్ నాయకులు వలితో పాటు జిల్లా ఆల్ మేవా నాయకులు అష్రఫ్ అలీ, జిలాన్, అన్వర్, షేక్షావలి, హిధాయతుల్లా, మక్బూల్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా జస్టిస్ రాజేందర్ సచార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్.అబ్దుల్ రసూల్ మాట్లాడుతూ.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మానవ హక్కుల ఉద్యమకారుడు, జస్టిస్ రాజేం ద్ర సచార్ ముస్లిం మైనార్టీల స్థితిగతులను అధ్యయనం చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. సచార్ కమిటీ నివేదిక వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారద ర్శకత, సామర్థం, సమా జ సాధికారతకు పెంచే దిశగా ముఖ్యమైన సిఫార సులను అం దించిందని తెలిపారు. అయితే దాని అమలులో ఇంకా సవాళ్లు మిగిలి ఉన్నా యని పేర్కొన్నారు. జస్టిస్ రాజేంద్ర సచార్ కమిటీ ముస్లిం మైనార్టీ సమా జానికి దిశా నిర్దేశంతో పాటు వారి బంగారు భవిష్యత్తుకు నాంది పలికే దిశగా కృషి చేసినట్లు తెలిపారు.


వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మైనార్టీ సోదరులు

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పి.ఎం.లక్ష్మిప్రసాద్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.ఎం లక్ష్మిప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా నగరంలో పలు చోట్ల సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ పార్లమె ంట్ కార్యాలయాల్లో, టవర్ క్లాక్ దగ్గర కేక్ కటింగ్ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే రాజు, అనంతపురం పార్లమెంట్ ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు వెంకట శివుడు బైక్ ర్యాలీలో టవర్ క్లాక్ దగ్గర చంద్రబాబు నాయుడు భారీ చిత్రపటానికి పాలాభిషేకం, 75 కేజీల కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం, ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ బాలికల హాస్టల్ లో విద్యా ర్థులకు ఉచిత స్కూల్ యూనిఫామ్ పంపిణీ, ఉచిత చీరల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీప్రసాద్‌తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న దృశ్యాలు

# ఉన్నత పాఠశాలలో ప్రాథమిక తరగతుల విలీనాన్ని ఆపాలి
## - ఆప్టా అనంతపురం జిల్లా ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా)

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఉన్నత పాఠశాలలో ప్రాథమిక తరగతుల విలీనాన్ని ఆపాలని అనం తపురం జిల్లా ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(ఆప్టా) నేతలు కోరారు. ఆదివారం ఆప్టా ఆధ్వర్యంలో అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పాఠశాలలో ఉన్నత పాఠశాలలో ఒకటి నుంచి పది వరకు తరగతులను నిర్వహించాలని ఆలోచించడం అశాస్త్రీయం. అదేవిధంగా మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఏర్పాటు చేస్తున్న పిఎస్‌హెచ్‌ఎం పోస్ట్‌ను సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ ఇచ్చి భర్తీ చేయాలని ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లాలని అనంతపురం జిల్లా శాఖ పక్షాన గౌరవ శాసనసభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సి.గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటరత్నం, ఆర్థిక కార్యదర్శి బిఏ శంకరమూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.నారా యణ, చల్లా శివానంద. కుల్లా యప్ప, జి.మురళీధర్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేస్తున్న ఆప్టా నేతలు

## మెగా డీఎస్సీ ప్రకటనపై హర్షం : ఆప్టా నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లోని విద్యాశాఖ, నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మెగా డీఎస్సీ ప్రకటనపై ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు సి.గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంక టరత్నం హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయు డుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర విద్యాశాఖలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఖాళీలు భర్తీ చేయకుండా నిరుద్యోగులకు నిరాశ పర చి, విద్యాశాఖను నిస్తేజంగా, నిర్వీర్యపరచిన పాలన విధానాన్ని మారుస్తూ, ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునా యుడు జన్మదిన సందర్భంగా మెగా డీఎస్సీ ప్రకటనను ప్రభుత్వం విడుదల చేసిన సందర్భంగా అందు కొరకు నిరంతర కృషి చేసిన మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ బాబుకి, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌కి, విద్యాశాఖ డైరెక్టర్ విజయ రామారావుకి అందుకు సహ కరించిన విద్యాశాఖ అధికారులు అందరికీ ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగ ఉపాధ్యాయ బృందం తరఫున, ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ పక్షాన పత్రిక ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం వారు డీఎస్సీ విజయవంతంగా నిర్వహించ గలరు అని ఆశిస్తూ ఉన్నామని ఏపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) జిల్లా అధ్యక్షులు సి.గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటరత్నం, జిల్లా ఫైనాన్స్ సెక్రెటరీ శంకర్ మూర్తి ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## ఘనంగా నారా చంద్రబాబునాయుడు జన్మదినవేడుకలు


బండమీద పల్లిలో సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు


నాయినవారిపల్లిలో కేక్ కట్ చేసుకుంటున్న టిడిపి నేతలు

శింగనమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలు మండల వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు బండమీద పల్లి గ్రామంలో డీలర్ చెన్నయ్య, ప్రతాప్, కాయల రమణ యాదవ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. నాయినవారిపల్లి గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రజల సంరక్షణ కోసం, వారి భవిష్యత్తు కోసం తపిస్తున్న నాయకుడని ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో ఆయన జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుర్రం లక్ష్మినారాయణ, పుల్లయ్య, ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య


హరినాథ్‌రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన చింతకుంట ఆదిరెడ్డి, ఓబులమ్మ కుమారుడు చింతకుంట హరినా థ్‌రెడ్డి (28) ఉరివేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డారు. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు హరినాథ్‌రెడ్డి బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నం చేస్తూ ఇంటి వద్ద వ్యవసాయ పనులు చేస్తూ ఉండేవాడు. శనివారం రాత్రి ఇంటి వద్ద నుంచి తోట వద్ద పడుకోవడానికి వెళ్లి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డా రు. ఉదయం తోట దగ్గరకు వెళ్లిన కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికిలోనై వెంటనే అతనిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించినట్టు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ సిపి మండల నాయకులు బొమ్మనశ్రీరామిరెడ్డి, చిన్న జలాలపురం గ్రామానికి వెళ్లి హరినాథరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## నాటుసారా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు
### - ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్


స్వాధీనం చేసుకున్న నాటుసారాను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ ఎస్ఐ, సిబ్బంది

కదిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

.గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని కదిరి ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్ పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ నాగమద్దయ్య, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి గోవిందనాయక్ ఆదేశాల మేరకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎక్సైస్ ఎస్ఐ శ్రీధర్, రెవెన్యూ అధికారులతో కలిసి కదిరి రూరల్ మండలంలోని మొరువతాండాలో జరిపిన దాడుల్లో 20 లీటర్ల నాటుసారా, 20 లీటర్ల నాటుసారాకు ఉపయోగించే బెల్లం ఊటను భూక్యే కృష్ణనాయక్ నుంచి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. నాటుసారా తయారీ దారులకు ముడి సరుకు అయిన బెల్లం విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్ హెచ్చరించారు. దాడుల్లో సిబ్బంది ప్రకాష్, నరసింహులు, వెంకటరామిరెడ్డి, బాషాలు పాల్గొన్నారు.

# సీనియర్ U23 క్రికెట్ జట్ల ఎంపికలు
## ఎంపికలలో 102 మంది సభ్యులు పాల్గొన్నారు.




అనంతపురం క్లక్ టవర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, ఆర్డీటి స్పోర్ట్స్ సెంటర్, అనంతపురంలో సీనియర్ మరియు అండర్ 23 (పురుషులు) జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలను నిర్వహించామని మరియు మొత్తం 102 మంది ఆటగాళ్లు ఎంపికలకు హాజరైనట్లు మీకు తెలియజేయడానికి ఇది. దేశీయ మ్యాచ్‌లు త్వరలో జరుగుతాయని ఏ సీ ఏ ప్రకటించింది. దీనికి సంబంధించి, మేము జిల్లా జట్టు ఎంపికలను నిర్వహించాము. సెలక్షన్ కమిటీ ఛైర్మన్ మరియు మాజీ రంజీ ట్రోఫీ ఆటగాడు ఫయాజ్ అహ్మద్ మరియు సెలెక్టర్లు మాజీ కార్యదర్శి ప్రసన్న మరియు బి సీ సీ ఐ లెవల్ 2 శ్రీవాస్ రెడ్డి నెట్స్, బ్యాటింగ్, బౌలింగ్ మరియు వికెట్ కీపర్లలో ఆటగాళ్ల ప్రతిభను గమనించారు మరియు వారు విభజించి ఎంపికలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఏ డి సీ ఏ కార్యదర్శి వి. భీమలింగ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మురళి, ట్రెజరర్ షబ్బీర్ అహ్మద్, మాజీ ఐ పి ఎల్ ఆటగాడు షాబుద్దీన్, కోచ్‌లు శర్మాస్ వలి మరియు నరేష్, మరియు ఏస్ మరియు సీ బొమ్మన్న ఎంపికలు చేస్తున్నట్లు గమనించవచ్చు. సెలెక్టర్లు ప్రతిభావంతులైన ఆటగాళ్లను ఎంపిక చేస్తారని, మేము ఎంపిక మ్యాచ్‌లను నిర్వహిస్తామని, ముందుగానే తెలియజేస్తామని వి. భీమలింగ రెడ్డి ఆటగాళ్లతో మాట్లాడారు.

## నల్ల మాడలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

నల్లమాడ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

మండల కేంద్రం లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ శివశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 75 కిలోల భారీ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. చంద్రబాబుతోనే ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం స్థానిక 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ కేశవరెడ్డి, గడ్డం రమణారెడ్డి, మైలే రామచంద్ర, డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, డీలర్ శంకర, ప్రసాద్ రెడ్డి, బాబావాలి, మస్కవంకపల్లి భయా రెడ్డి, దోన్ని కోట రమణ, రఘునాథ రెడ్డి, మహిళా కన్వీనర్ మనీ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం .

## .ఘనంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

నల్లచెరువు ఏప్రిల్, 20 ప్రభాత వా ర్తతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం మండలంలోని తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్రం అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఒకే ఒక్క నాయకుడు నారా చంద్రబాబు నాయుడుని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతిని పునర్జీవింప చేయడం ఆయన వంటి దాక్షనికుడికే సాధ్యమని కొనియాడారు. రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల ప్రగతి కోసం తమ వయసును సైతం లెక్కచేయ కుండా అహర్నిశలు కష్టపడుతున్న నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలు ఆయనకు ఎల్లవేళలా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దాదం శివారెడ్డి. తలమర్లవాం డ్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు. బషీర్ అహ్మద్. అబ్దుల్ ఖాదర్. అశ్వత్త నాయుడు. నాగభూషణ నాయుడు. ఎద్దుల అంజనప్ప. దేవేంద్ర. తాటిచెర్ల బాలాజీ. సతీష్. రమేష్ నాయుడు. దేవలం వేణు. జక్కా లక్ష్మీనారాయణ. తవళం వేణు. గుత్తా ప్రసాద్ నాయుడు. కూటమి నాయకుల జరిపిటి శంకర. శ్రీరాములు. బూచిపల్లి నరసింహారెడ్డి. రాంప్రసాద్. కుమార్. ఆవుల ఈశ్వరప్ప. రామ్మోహన్ హైదర్ వలీ. తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


.కేక్ ను కట్ చేస్తున్న మండల తెదేపా నాయకులు

## నరేంద్ర తండ్రి మృతదేహానికి నివాళులర్పించిన దిసభ్య కమిటీ సభ్యులు

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 20 ప్రభాతవార్త బుక్కరాయసముద్రం మండల పరిధిలోని నీలా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన సింగనమల నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బూసిగాని నరేంద్ర యాదవ్ తండ్రి బూసిగాని నారాయణ (77) గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి ది సభ్య కమిటీ సభ్యులు ఆదివారం వారి స్వగ్రామానికి వెళ్లి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో టిడిపి దిసభ్య కమిటీ నాయకులు ఆలం నరస నాయుడు, ముం టిమడుగు కేశవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిరాహక కార్యదర్శి కాటేప్ప గారి రామలింగారెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధులు పర్వతనేని శ్రీధర్ బాబు, దేగల కృష్ణమూర్తి గ్రామానికి వెళ్లి భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్ర మంలో బుక్కరాయ సముద్రం మండల టిడిపి నాయకులు సిపిఎంఎస్ చితం బరి, కొయ్యగూరి పెద్దన్న, పటేల్ బూసి, యాగంటి లక్ష్మీ నారాయణ, సు రేష్ చౌదరి, ప్రకాష్, రామంజి, గోపాల్ నాయుడు, రెడ్డిపల్లి నాయుడు, దేవా, ఆది, బొజ్జయ్య, వడ్డే రామకృష్ణ, అరిగల రాజు తదితరులు పాల్గొన్నారు.


మృతదేహానికి నివాళులర్పిస్తున్న దిసభ్య కమిటీ సభ్యులు

## ఆర్‌సిపి ఆధ్వర్యంలో బైకు ర్యాలీ

కదిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రెవెల్యూషనరీ కమ్యునిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో జరిగే రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఆ పార్టీ కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డా.నాగన్న, జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర మహా సభలను పట్టణంలోని ప్రజలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగస్తులు, మేధావులు, విద్యార్థులు, యువకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గజ్జల శేఖర్, సుగుణమ్మ, అరుణ్‌కుమార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

# ఘనంగా నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు

అమడగూరు, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

ప్రజల ఆశాజ్యోతి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి మార్గదర్శకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి 75 జన్మదిన వేడుకలను అమ్మడుగూరు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో మరియు శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమంలో రోగులకు వృద్ధులకు బ్రెడ్లు పండ్లు బిస్కెట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజల దీ వునిలే కాకుండా దేశంలో ఉండే ప్రతి ఒక్కరు తెలుగువారు కోరుకునేది ఒకటే నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉంటూ ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి బాటలో నడిపించాలని వారు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కాలే నాయక్ ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ సీనియర్ నాయకులు రాజారెడ్డి సుధాకర్ రెడ్డి కుమార్ రెడ్డి రామచంద్రారెడ్డి వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు వలిపి కిష్టప్ప కృష్ణారెడ్డి మహమ్మదాబాద్ బైరెశెట్టి సిద్దు మామిడి బాగులపల్లి రాజారెడ్డి వల్లి పి రామచంద్ర తుమ్మల బూత్ ఇంచార్జ్ వెంకటరమణ నాయక్ యూనిట్ ఇంచార్జ మధుసూదనా తిరుపాల్ డీలర్లు ఈశ్వరప్ప రాజారెడ్డి వార్త రమణ చిన్నపానిపల్లి అంజి శ్రీనివాసులు మహబూబ్ బాషా అబ్దుల్ రహుల్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఏ రామాంజులు ఉప్పుతోల రంగప్ప పేరవాండ్లపల్లి కిష్టప్ప రంగప్ప నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# జిల్లా హ్యాండ్ బాల్ పోటీలకు జట్ల ఎంపిక


జిల్లా హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన జట్టు

కదిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

పురుషులు, మహిళ హ్యాండ్ బాల్ జట్లను ఆదివారం పట్టణంలోని ఎస్‌టిఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదా నంలో ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో దాదాపు 150 మంది క్రీడా కారులు పాల్గొనగా వారిలో అత్యంత ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరిగిందని, అధ్యక్షులు విజయ్‌కుమార్, కార్యదర్శి మహేష్‌లు పేర్కొన్నారు. ఎంపిక కాబడిన జట్ల వివరాలు మహిళలు మాధవి, నక్షత్ర, శోభ, ఝాన్సీ రాణి, స్వప్న, సమీరా, ఛాందిని, లేఖన, షబ్రిం, పర్వానా, ఓంశ్రీ, పవిత్ర, సమిత, దివ్య, చందనశ్రీ, హాసిని, శ్రావణిలు ఎంపిక కాగా, పురుషులు యాసిక్ సిద్దిక్, డేనియల్ రాజన్, భరత్, జశ్వంత్‌నాయక్, సాధిక్‌బాషా, మహ్మద్ అనిఫ్, ఫైజాన్, విశ్వనాథ్, సాయికుమార్, తనయ్, కుమార్, నారాయణస్వామి నాయక్, ప్రవీణ్‌నాయక్, అరుణ్‌కుమార్, మల్లికార్జున, నాగరాజు, స్టాండ్ బాయ్స్ వంశీ, బ్రహ్మపుత్ర రెడ్డి, గంగాధర్‌రెడ్డి, హర్ష, మంజునాథ్‌నాయక్, మణిపాల్, జగన్‌లను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.

## శ్రీ సూర్యనివాస్ వృద్ధాశ్రమంలో మంత్రి డా.మహాదేవప్ప జన్మదినం ఆచరణ


రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.మహాదేవప్ప జన్మదినాన్ని వృద్ధాశ్రమంలో ఆచరిస్తున్నప్పటి దృశ్యం

బళ్లారి, ఏప్రిల్20, ప్రభాతవార్త; రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.హెచ్.సి. మహాదేవప్ప 72 వ జన్మ దినోత్సవాన్ని సా ్ధనిక గాంధీనగర్‌లోని శ్రీ సూర్యని వాస్ వృద్ధాశ్రమంలో ఆచరిం చారు. ఈ సందర్భంలో గ్యారం టీ యోజనల ఆచరణ ప్రాధికా రం జిల్లా ఉపాధ్యక్షుడు సంగన కల్ విజయ్‌కుమార్ మాట్లా డుతూ సీనియర్ నాయకుడు డా.హెచ్.సి.మహాదేవప్ప నిరుపేదల పరంగా అన్ని కులాలు, జాతుల, వర్గాలకు చెందిన ప్రజల అభిమానం పొందిన వ్యక్తిగా వారిపరంగా నిలబడి వారి అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. పీడబ్ల్యూడీశాఖలో దళితులకు కూడా పనుల్లో రిజర్వేషన్‌ను కల్పించడంలో మహాదేవప్ప పాత్ర ఎంతగానో ఉన్నదన్నారు. గత సంవత్సరం రాజ్యాంగాన్ని చదువు అనే కార్యక్రమాన్ని అద్భుతంగా చేపట్టి ప్రజల్లో అవగాహన తెచ్చారన్నారు. ఇదే సంవత్సరంలో అంతర్జాతీయ ప్రజా ప్రభుత్వ దినం కార్యక్రమాన్ని కూడా రికార్డుస్థాయిలో బీదర్ నుంచి చామరాజుపేట వరకు మానవహారం నిర్మించి ప్రపంచ రికార్డును చేశారని, లక్షలాది మందితో మానవహారం నిర్మించి రాష్ట్రంలో ఎవరూ చేయని సాహసం చేశారని చెప్పారు. అఖీల కర్ణాటక డా.జి.పరమేశ్వర్ అభిమాని బళగ జిల్లాశాఖ అధ్యక్షుడు కప్పగల్ ఓంకారప్ప తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు టి.లోకేష్, మహానగరపాలికె సభ్యులు నాగులకెరె గోవిందు, చలవాది శంకర్, దళిత సంఘర్షసమితి నాగరాజ్, జిల్లా సంచాలకులు బైలూరి లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కూడ్లిగి తాలూకాలో భారీ వర్షం.... ఈదురుగాలులకు రైతుల పంటలు నేలమట్టం

బళ్లారి, ఏప్రిల్20, ప్రభాత వార్త; కూడ్లిగి తాలూకాలో ఈదురుగాలులు వర్షానికి రైతులు వేసుకున్న బొప్పాయి పంట పూర్తిగా నేలమట్టం కావడంతో లక్షలాది రూపాయల నష్టం రైతులకు వాటిల్లింది. తాలూకా లోని ఈచలబొమ్మనహళ్లిలో రైతు యమనూరుసాబ్ మూడు ఎకరాల పొలంలో బొప్పాయి పంట సాగుచేశారు. పంట కోతకు వచ్చే దశలో ఈదురుగాలులు రావడంతో పంట మొత్తం నేలకొరిగిపోయిందని, ఒక సంవత్సరం నుంచి కాపాడుకుంటూ వచ్చిన పంట ఉన్నఫలంగా కుప్పకూలి పోయిందని, దీంతో తమకు రూ.20 లక్షల నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. ఈ పంట కోసం తాను రూ.5 లక్షలు అప్పు చేసినట్లు, ఇప్పుడు అది తీర్చే మార్గం కనిపించడంలేదని కన్నీరుమున్నీర య్యాడు. స్థలానికి రెవెన్యూశాఖ అధికారులు సందర్శించి పరిశీలించి పంట నష్టం అంచనా వివరాలను సేకరించారు. దీంతోపాటు కుప్పెనకెరె గ్రామంలో బొప్పాయి, తమలపాకుల పంటలు కూడా ఈదురుగాలులకు నేలమట్టమై రైతులకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది.

**CHANGE OF NAME**
I, DEVANGAM VIRUPAKSHI VISWANATHA (OLD NAME) S/O DEVANGAM VIRUPAKSHI, H.NO-3-4-108, MUKKADIPETA, HINDUPUR, S.S-DT, A.P CHANGING MY NAME FROM DEVANGAM VIRUPAKSHI VISWANATHA (OLD NAME) TO DEVANGAM VIRUPAKSHI VISWANATH (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS DEVANGAM VIRUPAKSHI VISWANATH (NEW NAME) FOR ALL PURPOSES

**CHANGE OF NAME**
I, DEVANGAM VEERABHADRAPPA (OLD NAME) S/O DEVANGAM VEERABADRAPPA ASWARTHANARAYANAPPA, H.NO-16-3-477, KAMSALAPETA, HINDUPUR, S.S-DT, A.P CHANGING MY NAME FROM DEVANGAM VEERABHADRAPPA (OLD NAME) TO DEVANGAM ASWATHAPPA VEERABHADRAPPA (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS DEVANGAM ASWATHAPPA VEERABHADRAPPA (NEW NAME) FOR ALL PURPOSES

**CHANGE OF NAME**
I, DEVANGAM VEERABHADRAPPA SANDHYA (OLD NAME) W/O DEVANGAM VIRUPAKSHI VISWANATH, H.NO-3-4-108, MUKKADIPETA, HINDUPUR, S.S-DT, A.P CHANGING MY NAME FROM DEVANGAM VEERABHADRAPPA SANDHYA (OLD NAME) TO DEVANGAM VEERABHADRAPPA SANDHYA RANI (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS DEVANGAM VEERABHADRAPPA SANDHYA RANI (NEW NAME) FOR ALL PURPOSES

# స్కూటర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు-ఇద్దరు దుర్మరణం

## - పట్టణ శివారు ఉరవకొండ-గుంతకల్లు రోడ్డులో ఘటన - వెంకటాంపల్లి పెద్దతండా, పీసీ ప్యాపిలి కొత్తకోటలో విషాదం



ఘటనా స్థలంలో పడివున్న వెంకటేష్ నాయక్, శాంతమ్మ మృతదేహాలు





ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు



ప్రమాదంలో ధ్వంసమైన స్కూటీ

ఉరవకొండ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

స్కూటర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో పాత్తే వెంకటేష్‌నాయక్ (49), మీనుగ శాంతమ్మ (36) దుర్మరణం పాలైన ఘటన ఆదివారం ఉదయం పట్టణ శివారు ఉరవకొండ-బళ్లారి ప్రధాన రహదారిలో చోటు చేసుకుంది. వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్దతండా, పీసీ ప్యాపిలి కొత్తకోట గ్రామాల్లో విషాదాన్ని నింపిన ఘటనకు సంబంధించి పోలీసులు, మృతుల కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...

వెంకటాంపల్లి గ్రామానికి చెందిన పాత్తే వెంకటేష్ నాయక్ తన స్కూటర్‌లో (టీవీఎస్ జస్ట్) ఉరవకొండకు వస్తుండగా మార్గమధ్యంలో పీసీ ప్యాపిలి కొత్తకోటకు చెందిన హరిజన శాంతమ్మకు లిఫ్ట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇరువురు కలిసి ప్రధాన రోడ్డు గుండా ఉరవకొండకు వస్తుండగా గుంతకల్లు వైపు నుండి వేగంగా వచ్చిన ఉరవకొండ-గుంతకల్లు ఆర్టీసీ (అద్దెబస్సు) వెనుకవైపు నుండి స్కూటర్‌ను బలంగా ఢీకొనడంతో స్కూటర్‌తోపాటు పాత్తే వెంకటేష్ నాయక్, మీనుగ శాంతమ్మ గాల్లోకి కొన్ని మీటర్ల దూరం ఎగిరిపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలియగానే ఉరవకొండ యుపీఎస్ సీఐ బి.మహానంది, ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితోపాటు ఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామా అనంతరం మృతదేహాలను రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్టుకు చెందిన అంబులెన్స్‌లో పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**తల్లిలేదు..తండ్రి మరణంతో దిక్కులేనివారైన ఇద్దరు కుమార్తెలు :**

రోడ్డు ప్రమాదంలో మరణించిన పాత్తే వెంకటేష్‌నాయక్‌కు గ్రామంలో 2 ఎకరాల భూమి పూర్వీకుల ద్వారా సంక్రమించగా దాన్నే సాగు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆయన భార్య సోమక్కబాయి దాదాపు 6 నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా పెద్ద కుమార్తె నిర్మలబాయి కదలలేని స్థితిగల దివ్యాంగురాలని, రెండో కుమార్తె యశోధబాయి తిరుపతిలో పీజీ చదువు తోందని తెలిసింది. తల్లి అనారోగ్యంతో మృతి చెందడం, తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇద్దరు కుమార్తెలకు దిక్కులేనివారయ్యారని బంధువులు బోరున విలపించడం కనిపించింది.

**రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబంలో పెను విషాదం :**

రోడ్డు ప్రమాదంలో మరణించిన పీసీ ప్యాపిలి కొత్తకోట గ్రామానికి చెందిన మీనుగ శాంతమ్మది రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబం. ఆమె భర్త వన్నూరుస్వామి ఉరవకొండలోని న్యూ సప్తగిరి భోజన హోటల్‌లో సప్లయర్ పనిచేస్తున్నాడు. వారికి ఇద్దరు సంతానం కాగా కుమార్తె కీర్తనకు ఇదివరకే వివాహంకాగా, వరుణ్‌కుమార్ చదువుకొంటున్నట్లు తెలిసింది. తల్లి మృతదేహంవద్ద కుమార్తె, కొడుకు, భర్త బోరున విలపించడం అందరినీ కలిచివేసింది.

**మృతదేహాలను సందర్శించిన టీడీపీ నాయకులు :**

ప్రమాద విషయం తెలియగానే వజ్రకరూరు మండల టీడీపీ కన్వీనర్ నూతేటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు డాక్టర్ నాగభూషణం, ప్యాపిలి నాగేంద్ర, నాగన్న, వలి, సుధాకర్ తదితరులు పాత్తే వెంకటేష్ నాయక్, మీనుగ శాంతమ్మ మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వాసుపత్రిలో బంజారా సంఘం జాతీయ నాయకులు డాక్టర్ ఎస్.కె.మహేష్‌నాయక్, మాజీ జెడ్పీటీసీ తులసీదాస్ నాయక్ మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఘటనపై సీఐ బి.మహానందితో మాట్లాడారు. వారి వెంట బంజారా సంఘం నాయకులు మంగానాయక్, భానునాయక్, గోపాల్ నాయక్, వెంకటేష్ నాయక్, సూర్యనాయక్ తదితరులు ఉన్నారు.

# కళాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం వైద్యం ఏప్రిల్ 20 ప్రభాతవార్త

కళాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు ఆదివారం లలిత కళా పరిషత్ లో పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు గురు ప్రసాద్, పద్మజ అధ్యక్షతన నిర్వహించిన కందుకూరి వీరేశలింగం పంతులు అవార్డు పొందిన 13 మంది కళాకారుల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనంతపురం జిల్లా కళాకారులకు పుట్టినిల్లుని ప్రసిద్ధ నాటక రంగ కళాకారులు బళ్ళారి రాఘవ ఈ జిల్లాకు చెందిన వారిని గుర్తు చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం కళాకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపారు. అనంతరం కందుకూరి వీరేశలింగం పంతులు అవార్డు గ్రహీతలు వాల్మీకి కుల్లాయప్ప, పి. నారాయణ స్వామి, సోమర లక్ష్మి నారాయణ, ఎర్రిస్వామి, సి. నారాయణస్వామి, రామగోపాల్, ఆదినారాయణరెడ్డి, వరప్రసాద్, ఆనంద్, నరహరి, రామాంజినేయులు, శివశం కరన్, రాజ కళ్యాయప్పలను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన పంచరత్నాల నాటికలు పలువురు ఆహుతుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లలిత్ కుమార్ లలిత కళాపరిషత్ సభ్యులు అస్లాం ,లోకేశ్వర్ రెడ్డి ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలోని వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కిరణ్‌కుమార్ ఆదివారం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. తన నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించి మెమెంటోను అందించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలను గుప్పించి అధికారంలోకి రాగానే ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.



అనంతను సన్మానిస్తున్న కిరణ్ కుమార్

# 8 ఏళ్ల బాలికపై 78 ఏళ్ల వృద్ధుడు అత్యాచారయత్నం

## కూల్ డ్రింక్ ఇప్పిస్తానని అఘాయిత్యాయత్నం - బాలికపై కామాంధుడి కర్కశత్వం తల్లి ఫిర్యాదుతో సంఘటన వెలుగులోకి.. వ్యక్తి అరెస్టు, పోక్సో కేసు నమోదు

చిలమత్తూరు ఏప్రిల్ 20, ప్రభాతవార్త:

78 సంవత్సరాల వయస్సున్న ఓ వృద్ధుడి కామాంధుడు 8 ఏళ్ళ మునిమనుమరాళ్ళు వయస్సు వున్న బాలికపై అత్యాచారయత్నం శనివారం రాత్రి శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం కందూర్పత్తి గ్రామంలో చోటుచేసుకుంది. చిలమత్తూరు మండలం కందూర్పత్తి గ్రామంలో హరిజనవాడలో నివసిస్తున్న ఓ వృద్ధుడు కూల్ డ్రింక్ ఇస్తానని అదే కాలనీకు చెందిన 2వతరగతి చదువుతున్న 8 ఏళ్ళ బాలికపై అత్యాచారయత్నానికి వృద్ధుడి ఇంట్లోనే ఒడిగట్టిన ఘటన కలకలం రేపింది. శనివారం రాత్రి సమాచారం అందుకున్న చిలమత్తూరు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి వైద్య సేవల నిమిత్తం బాలికను హిందూపురం ఆసుపత్రికి తరలించారు. భాధితిరాలి తల్లి ఫిర్యాదుతో దుశ్చర్య వెలుగులోకి రావడంతో జిల్లా వాసులు ఉలిక్కిపడ్డారు. అత్యాచారయత్నం ఆరోపణలు ఎదుర్కొంటున్న వృద్ధుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. ఎస్సై మునీర్ అహ్మద్ మాట్లాడుతూ వృద్ధుడిపై పోక్సో కేసు నమోదు చేశామని, రిమాండ్కు పంపనున్నట్లు తెలిపారు. కాటన్ సెర్ఫ్ లు, అంగన్ వాడి, ఆశ కార్యకర్తలతో స్పెషల్ డ్రైవ్, తదితర సామాజిక స్పృహ కలిగినవున్న వ్యక్తులు మహిళల మాన, ప్రాణ భద్రతకు అవగాహన కార్యక్రమాలు చేస్తున్న అత్యాచార యత్నాలు, అత్యాచారాలు నేటికి పునరావృతం కావడం గమనార్హం.

# చంద్రబాబు వంద వసంతాలు పూర్తి చేసుకోవాలి

## చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఏప్రిల్ 20( ప్రభాతవార్త)

ప్రపంచంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా ఎదగాలని అనుక్షణం పరితపిస్తున్న మహానేత చంద్రబాబు మరో 15 ఏళ్ళు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలు రాయదుర్గం పట్టణంలో ఆదివారం ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో 75 మంది గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సొంత పుట్టినింటి వారిచ్చినట్లు కాలవ దంపతులు గర్భిణీలకు చీర, జాకెటు పీసు, పసుపు, కుంకుమ, గాజులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 75 ఏళ్ల వయసులో కూడా పాతికేళ్ల యువకుడిలా నిత్యం గంటల తరబడి రాష్టాభి వృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. ఆయన నాయకత్వంలో పని చేస్తుండటం చాలా గర్వాంగా బావిస్తామన్నారు. అలాంటి గొప్ప నేత మరో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి గా ఉంటేనే రాష్ట్రం అనుకున్న ఫలితాలను చేరుకోగలదని విశ్వాసం వ్యక్తపరిచారు. అలాంటి గొప్ప నాయకుడు నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని కాలవ ఆకాంక్షించారు.

# సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత తిరుమలదేవర దేవస్థానంలో చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు

## మనవడు పరిటాల రవీంద్ర, మనవరాలు పరిటాల అమైరాతో కలసి కేక్ కట్ చేసిన సునీత

అనంతపురం, ఏప్రిల్ 20, ప్రభాతవార్తా బ్యూరో

విజయాలకు పొంగిపోకుండా.. అపజయాలకు కుంగిపోకుండా 47ఏళ్లుగా రాజకీయాలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాప్తాడు ఎమ్మె ల్యే పరిటాల సునీత అన్నారు. ఆదివారం సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకల్ని రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.అన్ని చోట్లా ఆలయాల్లో పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రామగిరి మండలం తిరుమల దేవర వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఎమ్మెల్యే పరి టాల సునీత ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు గోత్రనామాలతో అర్చనలు నిర్వహించారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అక్కడే కార్యకర్తలు, నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆతర్వాత అనంతపురంలోని తన నివాసంలో తన మనవుడు జూనియర్ పరిటాల రవీంద్ర, మనుమరాలు పరిటాల అమైరా రవీంద్రతో చంద్రబాబు జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకప్పుడు ఎన్టీఆర్ వలనే మేము రాజకీయాల్లోకి వచ్చామని.. పరిటాల రవి మరణం తర్వాత ఒక తండ్రిగా మమ్మల్ని వెన్నంటే ఉండి నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. ఆయన లాంటి నాయుడు.. దేశంలో మరెవరూ లేరన్నారు. క్రమశిక్షణ, అంకిత భావం, ముందు చూపు ఉన్న నాయకుడు చంద్రబాబు అని.. ఆయన జీవితంలో ఎన్నో సంక్షోభాలను చాలా ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. గత 20ఏళ్లలో పార్టీ ఎదుర్కొన్న కష్టాలు చూసి అసలు టీడీపీ ఉంటుందా అని చాలా మంది ఆయన మళ్లీ ఎ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి.. ఇదే టీడీపీ సత్తా అని నిరూపించారన్నారు.



మనవడు, మనవరాలుతో కలసి కేక్ కట్ చేసిన సునీత

# వైసిపి పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేద్దాం

## - పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగాన్ని పటిష్టం చేద్దామని ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి సూచించారు. వైసిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన బండి కిరణ్‌కుమార్ రాష్ట్ర విభాగం అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. వైసిపిలో పంచాయితీ రాజ్ విభాగం ఎంతో కీలకమని గ్రామస్థాయి నుంచి పంచాయితీ రాజ్ విభాగాన్ని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పని చేద్దామని సూచించారు. కార్యక్రమంలో వైసిపి నేతలు సతీష్, కాకర్ల శీనా, రియాజ్, రాము, సృజన్, అనిష్, అహ్మద్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



వెన్నపూస రవీంద్రారెడ్డిని సన్మానిస్తున్న బండి కిరణ్‌కుమార్

# వక్ఫ్ సవరణ బిల్లుపై అసత్య ప్రచారాలను తిప్పి కొడదాం

## - బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్

అనంతపురం సిటీ, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ-2025 బిల్లుపై జరుగుతున్న అసత్య ప్రచారాలను తిప్పి కొడదామని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇలియాజ్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు-2025 సవరణ కరపత్రాలను విడుదదల చేశారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వక్ఫ్ సవరణ బిల్లును ముస్లింలకు మేలు చేయాలన్న సంకల్పంతో తీసుకొచ్చారన్నారు. అయితే కొందరు ముస్లింలకు ఈ బిల్లు గురించి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాలని ఆయన సూచించారు. ఇంటింటికీ కరపత్రాలను తీసుకెళ్లి వాస్తవాలను మైనార్టీలకు వివరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ అధ్య క్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, పార్లమెంట్ కన్వీనర్ లలిత్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, విశ్వనాథ్‌లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



వక్ఫ్ సవరణ బిల్లు కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిజెపి నేతలు

# పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేస్తూ, వక్స్ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన ముసుగులో హిందువులపై జరుగుతున్న దాడులను విశ్వహిందూ పరిషత్ ఖండిస్తుంది.అని జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు తాళంకి వెంకటరత్నం కార్యదర్శివిశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కలిసి హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టే విషయమై కలెక్టర్ కు విన్నవించడం జరిగింది అన్నారు. ముఖ్యంగా మమతా బెనర్జీ గవర్నమెంట్ ని భర్తరఫ్ చేయాలని అక్కడ రాష్ట్రపతి పాలన విధించాలని పరిస్థితులను అదుపు చేయాలని విశ్వహిందూ పరిషత్ అన్ని జిల్లాలలోని కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగినది అన్నారు..మెజారిటీగా ఉన్న హిందూ దేశంలో అరాచకాలకు మద్దతు తెలుపుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు త్వరలో హిందూ సమాజం చమర గీతం పాడే సూచనలు స్పష్టంగా కనబడుతున్నాయి బెంగాల్లో దాడుల చేస్తున్న వారందరూ బాంగ్లాదేశ్ నుండి వచ్చిన రోహిన్యాలే అని, అక్కడ ఉన్న ప్రజలు చెప్తున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కోనేటి వెంకటరమణ,గో రక్షా ప్రముఖ సోమశేఖర్, కిషోర్ , రవి సురేంద్ర , వెంకటరాముడు, ప్రదీప్ , సురేంద్ర, లతోపాటు విహెచ్పి కార్యకర్తలు పాల్గొన్నారు.



కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

# ముగిసిన ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఎన్నికలు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 20 ప్రభాతవార్త

రాయలసీమ ఆర్యవైశ్య విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ ఎన్నికలు జరిగాయి. ఆదివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్లో ఉన్న ఆర్యవైశ్య హాస్టల్ లో నిర్వహించిన ఎన్నికలకు కొత్త ఊరు అమ్మవారి శాల అధ్యక్షులు గోపా మచ్చా నర్సింహులు గౌరవ అధ్యక్షులు కె.నాగరాజు, పాత ఊరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పిన్ను నాగరత్నం వైశ్య హాస్టల్ అధ్యక్షులు ఆదిశేషయ్యలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. వసతి గృహ ట్రస్ట్ అధ్యక్ష స్థానానికి పది మంది అభ్యర్థులు పోటీ పడగా చివరకు పొలమడ రమేష్ బాబు అధ్యక్ష స్థానానికి ఎన్నికవ్వగా , ఆర్యవైశ్య హాస్టల్ కు మేడా రామనాథ్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులకు పలువురు ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

**హాస్టల్ విద్యార్థుల పెంపు పై నూతన కార్యవర్గం దృష్టి పెట్టేనా?.**

ఆర్యవైశ్య వసతి గృహ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారు వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య పెంపుపై దృష్టి పెట్టేరా అనేది ప్రశ్నార్థకంగా మారింది. గతంలో కార్యవర్గ సభ్యులుగా ఉన్నవారే ప్రస్తుతం నూతన కార్యవర్గ సభ్యులుగా వారే ఎన్నికయ్యారని బహిరంగంగా పలువురు విమర్శించారు .కేవలం ట్రస్ట్ ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే ఎన్నికల నిర్వహించారు అనేది బహిరంగ సత్యం. కోట్లాది రూపాయల ఆస్తులను కాపాడు కోవడం పై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంఖ్య పెంచడంపై లేదనేది విమర్శలకు తావిస్తోంది. ఆర్య వైశ్య విద్యార్థుల ఉన్నత చదువుల కోసం దాతలు స్థలాన్ని కొని ట్రస్ట్ కు అప్పగించారు అయితే స్థలం, షాపు రూములను కాపాడుకోవడం పై మాత్రమే ట్రస్ట్ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు తప్ప విద్యార్థుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. లక్షలు వెచ్చించి హాస్టల్లో అనేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలకు పోవడం తప్ప విద్యా ర్థుల సంఖ్యను పెంచే ప్రణాళికలు రూపొందించకపోవడం బాధాకరం.



పొలమండ రమేష్ బాబును సన్మానిస్తున్న ఆర్యవైశ్యులు)

# అనంతలో హీరోయిన్ సుమయ రెడ్డి సందడి

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

డియర్ ఉమ సినిమా హీరో యిన్, నిర్మాత సుమయ రెడ్డి అనంతపురం నగరంలో సందడి చేశారు. డియర్ ఉమ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె నగరంలోని గంగా గౌరి కాంప్లె క్స్‌లో డియర్ ఉమ సినిమాను తిలకించారు. అనంతరం సుమ య రెడ్డి మీడియాతో మాట్లా డారు. తాను పుట్టి పెరిగిన ఊర్లో..తన సినిమా ప్రమోషన్స్ కోసం రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సినిమా ఘనవిజయం సాధించిందని ఆమె పేర్కొన్నారు. నేటి సమాజంలో ఉచిత విద్యా వైద్యం అన్నది..ఒక నినాదంగా మారింది తప్పా.. ఆచరణలో మా త్రం పాలకులు ఆమడదూరంలో ఉన్నారని చెప్పారు. విద్యా వైద్యం ఉచి తంగా ఎలా అందించవచ్చో అనే అంశాన్ని సినిమాలో చూపించామని సుమ య రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సినిమా సిబ్బంది, థియేటర్ యాజ మాన్యం పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న హీరోయిన్ సుమయ రెడ్డి

# టిడిపిలోకి చేసిన వైసిపి రూరల్ మాజీ మండల కన్వీనర్ ప్రకాష్

కదిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త

వైసిపి పార్టీకి చెందిన కదిరి రూరల్ మాజీ మండల కన్వీనర్ కె.ప్రకాష్ వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే కందికుంట సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన కె.ప్రకాష్‌కు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చెన్న కేశవులు, మాజీ సర్పంచు ఊరతి చంద్ర, పివిఆర్.గణేష్, మనోహర, పవన్‌కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌నాయక్, సద్ద జయచంద్రలు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కందికుంట





# మా దైవం చంద్రబాబు ఎప్పుడూ నవ యువకుడే.. ఎమ్మెల్యే దగ్గుపాటి..

( మొదటి పేజీ తరువాయి ) నిర్వహించారు. ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎం.ఎస్.రాజు స్వయంగా బైక్ నడిపారు. ఎంపీ అంబికా, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ కూడా ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. టవర్ క్లాక్ వద్ద చంద్రబాబు భారీ కటౌట్ కు క్రేన్ సాయంతో పాలాభిషేకం చేశారు. అలాగే 75 కిలోల కేకును కూడా కట్ చేశారు. వేలాదిగా టిడిపి నాయకులు ఈ వేడుకల్లో పాల్గొనడంతో ఒక సందడి వాతావరణం కనిపించింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ చంద్రబాబు మాకు దైవం లాంటి వ్యక్తి అని ఆయన ఎప్పుడూ నవ యువకుడిలా పని చేస్తుంటారని అన్నారు. టిడిపిని స్థాపించి ఎన్టీఆర్ దేవుడయ్యారని అదే పార్టీని తన భుజ స్కందాల మీద మోస్తూ చంద్రబాబు కూడా దేవుడయ్యారన్నారు. ఒక దైవానికి తప్ప ఇంతటి ఆరాధన అభిమానం మరెవరికి ఉండవన్నారు. ఆయన విదేశాల్లో ఉన్నా ఒక తిరునాళ్ల తరహాలో జన్మదిన వేడుకలు గల్లీ నుంచి ఢిల్లీ వరకు జరుగుతున్నాయన్నారు. గతంలో అర్బన్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని నేను ఎమ్మెల్యేగా వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలు నాయకుల ఆత్మస్థైర్యమే నారా లోకేష్ అని ఆయన ప్రోత్సాహంతోనే కోటి సభ్యత్వాలు చేసినట్లు వివరించారు. మరోవైపు ఎంఎస్ రాజు మాట్లాడుతూ.. చంద్రబాబు నిత్య పోరాట యోధుడని ఆయన వేసిన అభివృద్ధి, సంక్షేమ బాటలు రాజకీయాల్లో ప్రతి ఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.